ప్రజాశక్తి

శనివారం 13 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

విలీనానికి వ్యతిరేకత

- కార్పొరేషన్ అత్యవసర సమావేశంలో అభ్యంతరాలు
- ఆమోదించబోమన్న వైసిపి - టిడిపిలోనూ భిన్నాభిప్రాయాలు
- కలెక్టర్‌కు నివేదిస్తామన్న మేయర్, కమిషనర్

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రవీంద్ర, డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు రూరల్ మండలం పరిధిలోని 11 గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనానికి గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో మెజార్టీ కార్పొరేటర్లు వ్యతిరేకించారు. విలీన ప్రతిపాదనల ఆమోదం కోసం నగరపాలక సంస్థ అత్యవసర సమావేశం మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగింది. ప్రతిపాదనలను టిడిపి కార్పొరేటర్లు కొంతమంది తీవ్రంగా వ్యతిరేకించగా మరికొంత మంది అనుకూలించారు. తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని వైసిపి నుంచి డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు (డైమండ్ బాబు) ప్రకటించారు. ప్రస్తుతం ప్రతిపాదనలపై అభిప్రాయాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్‌కు పంపుతామని, ఆ తర్వాత తిరిగి పంచాయతీల్లో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటారని మేయర్ తెలిపారు.

టిడిపికి చెందిన కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, మానం పద్మశ్రీ, పోతురాజు సమత, శ్రీవల్లి, చిష్టి బాషా, యల్లకుల అశోక్, ఇర్రి ధనలక్ష్మి తదితరులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రాంతాల్లోనే అభివృద్ధి పనులు సరిగా జరగడంలేదని, కొత్తగా గ్రామాలు కలిపి ఎందుకు ఇబ్బందులు కొని తెచ్చుకోవడమని ప్రశ్నించారు. వందేళ్ల క్రితం ఏర్పడిన పాత గుంటూరు ఇంకా అభివృద్ధి చెందలేదని, కొత్తగా గ్రామాలను కలపడం సరికాదని అన్నారు. 2012లో విలీనమైన గ్రామాల్లోనే సౌకర్యాలు ఇంకా మెరుగుపడలేదని, ఇప్పటికీ నగరంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందని చెప్పడంతోపాటు పలు ఇతర సమస్యలనూ ప్రస్తావించారు. గుంటూరుకు సమీపంలోని అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, కొర్నేపాడు, పుల్లడిగుంట, లాం, ఫణిదం, దామరపల్లి, పేరేచర్ల తదితర గ్రామాలను విలీనం చేయకుండా 14 కిలో మీటర్ల దూరంలో ఉన్న జొన్నలగడ్డ, 10 కిలో మీటర్ల దూరంలోఉన్న చినపలకలూరుగ్రామాలను విలీనం చేయడం సబబు కాదన్నారు. విలీనానికి ఏ ప్రాతిపదికను ప్రమాణికంగా తీసుకుంటున్నారు? 10 కిలో మీటర్ల లోపు అయితే ఇంకా పలు గ్రామాలను కలపవచ్చని అన్నారు. ఆదాయం, గ్రామంలో ఉన్న జనాభా ఇతర అంశాలను ఎలా గణించారని ప్రశ్నించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఇప్పటికే పారసేవలు అందడం లేదని, తాగునీరు, యూజిడి వంటి సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. అయితే గ్రామాల విలీనాన్ని టిడిపి కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, బాలాజీ, స్మిత పద్మజ సమర్థించారు.

వైసిపి నుంచి అచ్చాల వెంకటరెడ్డి, అంబ్కేదర్, సుబ్బారెడ్డి, ఈచంపాటి ఆచారి తదితరులు మాట్లాడుతూ విలీనం ప్రతిపాదనలపై గ్రామాల్లోనే ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదని, ప్రజలకు చెప్పకుండా ఏకపక్షంగా నిర్ణయాలు చేయడం సరికాదని అన్నారు. గ్రామసభలు

2లో

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హనుమంతరావు.. వెనక ముసుగుల్లో నిందితులు

ప్రమాద కారకులు అరెస్టు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గణపవరం వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు విద్యార్థులు దుర్మరణం పాలైన కేసులో ఐదుగుర్ని అరెస్టు చేసినట్లు నరసరావుపేట డీఎస్పీ ఎం.హనుమంతరావు తెలిపారు. ఈ మేరకు స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వివరాలను వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మదమంచి వెంకట అనుజ్ఞ నాయుడు అలియాస్ వెంకట్, పుల్లంశెట్టి మహేష్, బెల్లంకొండ గోపి, షేక్ నదిబాషా అలియాస్ బాషా, నాలి వెంకటరావు కలిసి జాతీయ రహదారిపై వాహనాలను ఆపి డ్రైవర్లను కొట్టి డబ్బులు దోచుకునేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈనెల 4వ తేదీన రాత్రి 7.30 గంటలకు ట్రాక్టర్ల లోడుతో ఒంగోలు వైపు వెళ్తున్న కంటైనర్ లారీని నిందితులు కారుతో ఓవర్ టేక్ చేశారు. లారీని ఆపాలని డ్రైవర్‌కు సైగ చేయడంతో లారీ డ్రైవర్ సిగ్నల్స్ ఇవ్వకుండా ఒక్కసారిగా బ్రేకులు వేసి, లారీని రోడ్డుకు ఎడమ వైపునకు పోనిస్తున్న క్రమంలో వెనక నుండి వస్తున్న కారుకు ఇది గమనించక లారీని ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో మేడగం రామ్‌రెడ్డి, మెరుగు వెంకట నాగశ్రీకాంత్‌రెడ్డి అలియాస్ పండు, గౌడవర్తి యశ్వంత్ సాయి అలియాస్ నాని, శివరాత్రి మహేష్‌బాబు అక్కడికక్కడే మృతి చెందగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వంగవల్లు వాసు మృతిచెందాడు. ప్రమాదం అనంతరం కూడా లారీ డ్రైవర్‌ను నిందితులు బెదిరించారు. ఈ ఘటనపై

2లో

'లేబర్ కోడ్స్'పై నేడు సదస్సు

హాజరుకానున్న సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి జస్టిల్ గోపాల్‌గౌడ్

ప్రజాశక్తి - విజయవాడ

సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా నండూరి ప్రసాదరావు మెమోరియల్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో 'లేబర్‌కోడ్స్'పై సదస్సు జరుగుతుంది. గవర్నరుపేట రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం (3వ అంతస్తు)లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో ప్రధాన వక్తగా సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ వి.గోపాల్‌గౌడ్ పాల్గొంటారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ అధ్యక్షత వహిస్తారు.

సమస్యలను పరిష్కరించకుంటే మరో సమ్మె

- కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి
- రాజకీయ వేధింపులు ఆపాలని, యాప్‌ల భారం తగ్గించాలని నాయకుల డిమాండ్
- కనీస వేతనం, గ్రాట్యుటీ కోసం పోరాడతామన్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే మరో సమ్మె తప్పదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర సమస్యలపై శుక్రవారం గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నరసరావుపేటలో గాంధీపార్క్ వద్ద గల ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ అనంతరం కలెక్టరేట్‌లో డిఆర్ఒ మురళికి వినతిపత్రం అందజేశారు. గుంటూరులో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన ధర్నాలో రమాదేవి మాట్లాడుతూ రెండేళ్ల క్రితం 42 రెండ్రోజులపాటు అంగన్‌వాడీలు నిర్వహించిన చారిత్రక సమ్మె సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. సమ్మె సమస్యలు పరిష్కరించకపోవటం వల్లే మళ్లీ పోరాటానికి సిద్ధం అయ్యారని తెలిపారు. గతంలో సమ్మె శిబిరాల వద్దకు కూటమి నాయకులు వచ్చి అనేక వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా సమస్యలు మాత్రం పరిష్కరించలేదని విమర్శించారు. ఆయాలకు రూ.7 వేలు, కార్యకర్తకు రూ.11500 జీతంతో పెరిగిన ధరల నేపథ్యంలో ఎలా జీవించాలని ప్రశ్నించారు. అధికారులకు ముందుగానే ధర్నా నోటీసులు ఇచ్చినా స్పందించకుండా నేడు ధర్నాలకు వెళ్లకుండా అంగన్‌వాడీలకు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, సమస్యలు పరిష్కారం అయ్యే

2లో

గుంటూరు ధర్నాలో మాట్లాడుతున్న రమాదేవి

పల్నాడు కలెక్టరేట్ ఎదుట ధర్నాలో అంగన్వాడీలు

పోయిన బంగారం మళ్లీ చేతికి
20 తులాలను రికవరీ చేసిన పోలీసులు

ప్రజాశక్తి - అమరావతి

పొగోట్టుకున్న 20 తులాల బంగారాన్ని బాధితులకు పోలీసులు శుక్రవారం అప్పగించారు. మండలంలోని మల్లాది గ్రామానికి చెందిన బత్తెనేని గోపీ, భార్గవి దంపతులు ఈనెల 8న గుంటూరుకు ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తుండగా వారి బ్యాగులోని 20 తులాల బంగారం తమ్మవరం బస్టాండ్ నర్సరీ వద్ద పడిపోయింది. ఇది గమనించని వారు ఇంటికి వెళ్లారు. అనంతరం బ్యాగును పరిశీలించుకోగా అందులో బంగారం కనిపించలేదు. వెంటనే గ్రామానికి చెందిన కూటమి పార్టీ నాయకుల ద్వారా పోలీసులను సంప్రదించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి బంగారాన్ని రికవరీ చేయడంతోపాటు బాధితులకు ఎస్ఐ రాజశేఖర్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐకు వారు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.

ప్రమాద కారకులు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

డీఎస్పీ ఆధ్వర్యంలో చిలకలూరిపేట రూరల్ సిఐ బి.సుబ్బానాయుడు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిందితులను గుర్తించి శుక్రవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి కారుతోపాటు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన డీఎస్పీ, సిఐ, నాదెండ్ల ఎస్ఐ జి.పుల్లారావు, చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి.అనిల్ కుమార్, యడ్లపాడు ఎస్ఐ టి.శివరామకృష్ణను పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అభినందించారు.

మోడల్ స్కూల్‌లో స్పెల్ బి పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామంలో పియంశ్రీ ఏపి మోడల్ స్కూల్‌లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం స్పెల్బీ పోటీలు నిర్వహించారు. 2వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. పోటీలను ప్రారంభించిన ఎంఇఒ డి.బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆంగ్ల భాషలో ప్రావీణ్యం పెరుగుతుందని చెప్పారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి - తెనాలి : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కొత్తపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ప్రతి మనిషికి విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పారాలీగర్ వాలంటీర్ తాడిపోయిన శ్రీలక్ష్మి చెప్పారు. ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ కమిటీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే మరో సమ్మె

నరసరావుపేటలో డిఆర్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న అగన్వాడీలు

(మొదటి పేజీ తరువాయి)

వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటి వల్ల పనిగంటలు పెరిగుతాయని, సమ్మె హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులు కార్మికులు కోల్పోతారని చెప్పారు. మహిళా కార్మికులు రాత్రి వేళల్లో కూడా పనిచేసే విధంగా చట్టాల్లో మార్పు తెచ్చారన్నారు. లేబర్ కోడ్‌ల ప్రభావం కార్మికులతోపాటు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లపైనా ఉంటుందన్నారు. ధర్నాకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ ఖాళీ అయిన వర్కర్స్ పోస్టులను ఆయాలతో భర్తీ చేసే విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవటం వల్ల రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు చెప్పిన వారికే పోస్టులు దక్కుతున్నాయని అన్నారు. స్పష్టమైన మార్గదర్శకాలిచ్చి, అర్హులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఆర్థిక సమస్యలతోపాటు, ఆర్థికేర సమస్యను కూడా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమణ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న మినీ వర్కర్లకు అర్హతలన సడలించి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, పొన్నూరు ప్రాజెక్ట్ పరిధిలోని హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎవిఎన్ కుమారి మాట్లాడుతూ యాప్‌ల భారం తగ్గించాలని, అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా మార్చాలని కోరారు. గ్రాట్యుటీ, వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.హనుమంతరావు, మెడికల్ రిప్స్ రాష్ట్ర నాయకులు సలీం, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టీ మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, నాయకులు శ్రీనివాస్, దుర్గారావు, బాబూప్రసాద్, హుస్సేన్‌వలి పాల్గొన్నారు.

పల్నాడు కలెక్టరేట్ వద్ద యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి శాంతమణి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, నాయకులు జి.మల్లీశ్వరి, డి.శివకుమారి, టి.శ్రీనివాసరావు, రైతు, కౌలురైతు సంఘాల జిల్లా కార్యదర్శిలు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.ఎల్ ప్రసన్న మాట్లాడారు. అంగన్వాడీలు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని హెచ్చరించారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. అంగన్వాడీలు తప్పు చేయకున్నా సంబంధ లేని కారణాలతో షోకాజు నోటీసులు ఇస్తున్నారన్నారని విమర్శించారు. తెలంగాణా రాష్ట్రంలో అంగన్వాడీలకు వేసవి సెలవులు ఇస్తున్నారని, ఏపీకంటే అధికంగా వేతనాలు ఇస్తున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు అందజేసే ఆయిల్, కందిపప్పు పెంచాలని, గ్యాస్ ఉచితంగా ఇవ్వాలని, ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని కోరారు. ధర్నాలో నాయకులు బి.నిర్మల, సాయికుమారి, మాధవి, శివపార్వతి, విజయలక్ష్మి, అహల్య, సుజాత, తులసి, పద్మ, రమణ, సావిత్రి, ఉషా పాల్గొన్నారు.

విలీనానికి వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

పెట్టి అందరి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. బొంగరాలబీడు, అరుంధతి నగర్, అరండల్‌పేట, బ్రాడీపేట వంటి ప్రాంతాల్లోనే ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. డైమండ్‌బాబు మాట్లాడుతూ 11 గ్రామాల ప్రజలకు తెలియకుండా విలీనం చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీల్లోని తీర్మానాలను చూపాలన్నారు. 11 గ్రామాలను కార్పొరేషన్‌లో కలపితే వచ్చే సమస్యలకు సంబంధించి అనేక ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు.

కమిషనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ డిసెంబరు 31లోగా విలీన గ్రామాలపై వివరాలు పంపాలని ప్రభుత్వం కోరిందని, పంచాయతీల తీర్మానం ఎంపిడిఒ ద్వారా కార్పొరేషన్‌కు వచ్చిందని చెప్పారు. ప్రస్తుత విలీన గ్రామాల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు సమకూరలేదనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, అయితే కొత్త గ్రామాలు విలీనమైనా సౌకర్యాలు కల్పనపై దృష్టి పెడతామని అన్నారు. దూరంగా ఉన్న గ్రామాలను విలీనం చేసి దగ్గరగా ఉన్న గ్రామాలను విస్మరించడంపై కార్పొరేటర్ల అభ్యంతరాలపై కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు.

విలీన ప్రతిపాదనలపై మాట్లాడుతున్న కార్పొరేటర్

పంచాయతీల అభిప్రాయమూ మరోసారి తీసుకుంటామని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ 11 గ్రామాల విలీనం కోరుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు లేఖ ఇచ్చారని, పంచాయతీలు తీర్మానం చేశాయని చెప్పారు. గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందడం కోసం నగర పాలక సంస్థలో విలీనం చేయాలని కోరారన్నారు. కార్పొరేటర్లు అభిప్రాయాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ వారికి పంపుతామని తెలిపారు. ప్రగతి నగర్, యానాది కాలనీల్లో ఆక్రమణల క్రమబద్ధీకరణకు నిరభ్యంతరం (ఎన్‌ఒసి)లకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయరు షేక్ సజీల, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు ఏర్పాట్లు చేయండి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఐదేళ్లలోపు పిల్లలు అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు ఇవ్వాలని, ఒక్క చిన్నారి మిస్ కాకుండా ఇంటింటికీ పర్యటనలు, హైరిస్క్ ప్లాన్‌లు అమలు చేయాలని సంబంధిత అధికారులను పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి మురళీ ఆదేశించారు. ఈనెల 21న నిర్వహించే నేషనల్ ఇమ్యునైజేషన్ డైపై చేపట్టాల్సిన చర్యల గురించి నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వై.రాంబాబు, ఇతర అధికారులకు పలు సూచనలు చేశారు. పోలియో చుక్కల కేంద్రాల ఏర్పాటు, మైక్రోప్లాన్‌ల సంసిద్ధత, ట్రాన్సిట్, మొబైల్ టీమ్‌లు, వ్యాక్సిన్ కోల్డ్‌చైన్ నిర్వాహణ, మానవ వనరుల వినియోగం వంటి అంశాలు పరిశీలించారు. వలస కుటుంబాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు, బస్‌స్టాండ్లు రైల్వేస్టేషన్లు ప్రాంతాల్లో ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, పిల్లల్ని ఎక్కడా మిస్ కావొద్దని చెప్పారు. ఇందుకోసం ఆయా ప్రాంతాల్లో అదనపు టీమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా పల్స్‌పోలియో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - విలేకరులు

రెండవ శనివారం అయని నేడు జిల్లాలోని పెందనండిపాడు, బుర్రిపాలెం ఉపకేంద్రం, చేబ్రోలు, తాడేపల్లి, దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అందతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. క్రోసూరు విద్యుత్ ఏఈ బసవరాలు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగ దారులందరూ విద్యుత్ శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సేంద్రీయ ఎరువులతో భూసారం వృద్ధి

ప్రజాశక్తి - వినుకొండ

సేంద్రీయ ఎరువులతో సాగు సులభతరమని, భూసారం పెరిగి రైతులకూ లాభం చేకూరుతుందని షణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ రిజినల్ మేనేజర్ కె.కోటిరెడ్డి అన్నారు. బొల్లాపల్లి మండలం పేరూరిపాడు గ్రామంలో రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏరియా సేల్స్ మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడొద్దని చెప్పారు. సేంద్రీయ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. ఎర్ర రేగడి ఇసుక నేలల్లో మిర్చి, పొగాకు, మొక్కజొన్న పంట అధిక దిగుబడులు పొందేందుకు సూచనలిచ్చారు. సంస్థ ఆసిస్టెంట్ మేనేజర్ మార్కెటింగ్ బిల్లా నవీన్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రైతులకు అందిస్తున్న ఉత్పత్తులు, వాటి ప్రయోజనాలను వివరించారు. సంస్థ సిబ్బంది వి.రవీంద్రబాబు, సాయితరుణ్, ఆర్.కోటేశ్వరరావు, ఎస్.ప్రసన్న, బి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

215 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - పొన్నూరు : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వి.ఎస్.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించారు. 36 కంపెనీలల్లో ఉద్యోగాలకు 215 మంది ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఎంపికవ్వలేని అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత శిక్షణ కార్యక్రమాలను అందిస్తోందని, శిక్షణ అనంతరం మరిన్ని అవకాశాలు దక్కుతాయని చెప్పారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య జెడి వెలగా పద్మారావు, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, ఎంపిడిఒ జి.చంద్రశేఖర్, పెదకాకాని జెడ్‌పిటిసి మురళి పాల్గొన్నారు.

ఉరేసుకొని ఆటోడ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక కోడెల శివప్రసాదరావు కాలనీలో నివాసం ఉంటున్న జడ వెంకట పేరయ్య (35) శుక్రవారం మరో మహిళ ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయి ఉన్నాడు. పేరయ్య వేరే ఇంటిలో చనిపోయి ఉండడంతో, ఎవరైనా హత్య చేసి ఉరి వేసారా అన్న అనుమానంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మఅతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మఅతుడు కొంతకాలంగా వేరే మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని, గురువారం రాత్రి ఆ మహిళ కోసం పేరయ్య అక్కడికి వెళ్లినట్లు మృతుడి బంధువులు చెప్తున్నారు. శుక్రవారం ఉదయాన్నే ఆ ఇంటి దగ్గరికి వచ్చిన వ్యక్తి మఅతదేహాన్ని చూసి మఅతుడి బంధువులకు కబురు పెట్టగా విషయం తెలిసింది. మృతుడి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి, అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ సీఐ వెంకట రమణ విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

జనవాసాల్లోకి కొండచిలువ



ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని అలినగర్లో కొండచిలువ జనావాసాల్లో సంచరించటంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. చిన్నారులు సాయంత్రం పూట ట్యూషన్లు మానివేశారు. తల్లిదండ్రులు వారిని బయటకు వెళ్లకుండా ఇంటికే పరిమితం చేస్తున్నారు. శుక్రవారం స్థానిక ప్రజలు గ్రామ సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, తహశీల్దార్కు కొండచిలువను పట్టించాలని అర్జీని ఇచ్చారు. సకాలంలో స్పందించిన తాసిల్దార్ చరవాణి ద్వారా అడవి శాఖ రేంజర్ కు సమాచారం అందించారు. మంత్రి గారి నియోజకవర్గం ఏమైనా ప్రమాదం జరిగితే అధికార యంత్రాంగం పై దాని ప్రభావం ఉంటుందని తెలిపారు. మీరు కొండచిలువను పట్టే యంత్రాంగాన్ని పంపించండి జెసిబి తో సహా అన్ని విధాల సహకరిస్తామని తెలి పారు. జనావాసాల్లో కాకుండా అడవి ప్రాంతంలో వదలాలని తెలి పారు. దీనికి స్పందించిన రేంజర్ గుంటూరులో దీనికి సంబంధించిన సిబ్బంది లేరని శనివారం విజయవాడ నుండి సిబ్బందిని పంపిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఖుషి భాయ జెసిబి ద్వారా ఈ ప్రాంతంలో ఉన్న పొదలు కంప లను తొలగిస్తామని హామీ ఇచ్చారు. అత్యంత భారీ కొండ చిలువ భయం తో ప్రజలు చీకటి పడక ముందే ఇళ్లకు పరిమితం అవు తున్నారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో కొండచిలువల సంచారం ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम

భారతినగర్ బ్రాంచి-64060
డి.నెం.54-15-9/1, సర్వీస్ రోడ్డు, భారతినగర్ రింగు రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **భారతినగర్ బ్రాంచి (64060)** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.30-12-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 30-12-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీత(లు)/సహ-అప్లికెంట్(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1. శ్రీ కోయ విష్ణు మహేశ్వర రావు, తండ్రి: కె. వెంకటేశ్వర రావు, డి.నెం: 33-16, దుర్గా రెసిడెన్సీ, ఫ్లాట్ నెం: 102, బారిస్టర్ వీధి, అనిల్ ఎస్టేట్ దగ్గర, సీతారాంపురం, విజయవాడ-520002. **2. శ్రీ ముసులూరి సురేష్,** తండ్రి: ముసులూరి రమేష్ బాబు, డి.నెం. 48-11/8-10, దుక్కిపాటి పూర్ణ చంద్ర రావు వీధి, కరెన్సీ నగర్, విజయవాడ-520008.
బకాయి మొత్తం: రూ. 1,15,13,449.86/- (అక్షరాలా ఒక కోటి పదిహేను లక్షల పదమూడు వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం **ది.30-09-2025** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: శ్రీ కోయ విష్ణు మహేశ్వర రావు గారికి అనుకూలంగా ఉన్న తేదీ 02.02.2017 న నమోదు చేయబడిన సేల్ డీడ్ నెం. 331/2017 ద్వారా గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కోసూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం మరియు పంచాయతీ, డి.నెంబర్లు 5-సి1డి1, 5-సి1డి2ఎ, 5-సి1డి2బి1, ఎల్.పి. నెం. 8/2016/జి.ఎన్.టి లోని మొత్తం 1177.76 చదరపు గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాలు వైడ్ ప్లాట్ నెంబర్లు 53, 54, 59, 60, 61 & 62 శ్రీ కోయ విష్ణు మహేశ్వర రావు గారి పేరున కలవు. దిగువ హద్దులు:
1వ ఐటమ్: 222.22 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 53 నకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 6-40.0 అడుగులు, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-50.0 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-40.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 54-50.0 అడుగులు.
2వ ఐటమ్: 183.33 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 54 నకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 61-33.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 53-50.0 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 55-50.0 అడుగులు.
3వ ఐటమ్: 183.33 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 59 నకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 60-50.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 56-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 58-50.0 అడుగులు.
4వ ఐటమ్: 183.33 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 60 నకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 61-50.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 55-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 59-50.0 అడుగులు.
5వ ఐటమ్: 183.33 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 61 నకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 62-50.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 54-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 60-50.0 అడుగులు.
6వ ఐటమ్: 222.22 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 62 నకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-40.0 అడుగులు, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-50.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 53-40.0 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 61-50.0 అడుగులు.

రిజర్వు ధర (రూ.): రూ. 17,66,000/-, ధరావత్తు ధర (రూ.): రూ. 1,76,600/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-అప్లికెంట్(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): ఋణగ్రహీత: శ్రీ ముసులూరి సురేష్, తండ్రి: ముసులూరి రమేష్ బాబు, డి.నెం. 48-11/8-10, దుక్కిపాటి పూర్ణ చంద్ర రావు వీధి, కరెన్సీ నగర్, విజయవాడ-520008. లేదా ముసులూరి సురేష్, తండ్రి: రమేష్ బాబు, డి.నెం: 4-35, ఇరుకుపాలెం, ముప్పాళ్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403. **హామీదారు: శ్రీ కోయ విష్ణు మహేశ్వర రావు,** తండ్రి: కె. వెంకటేశ్వర రావు, డి.నెం: 33-16, దుర్గా రెసిడెన్సీ, ఫ్లాట్ నెం: 102, బారిస్టర్ వీధి, అనిల్ ఎస్టేట్ దగ్గర, సీతారాంపురం, విజయవాడ-520002.
బకాయి మొత్తం: రూ. 1,11,85,145.86/- (అక్షరాలా ఒక కోటి పదకొండు లక్షల ఎనభై ఐదు వేల నూట నలభై ఐదు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం **ది.30-09-2025** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 328/2017, తేదీ 02.02.2017, ఎస్.ఆర్.ఓ మైలవరం: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కోసూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం మరియు పంచాయతీ, డి.నెంబర్లు 5-సి1డి1, 5-సి1డి2ఎ, 5-సి1డి2బి1, ఎల్.పి. నెం. 8/2016/జి.ఎన్.టి లోని మొత్తం 1186.53 చదరపు గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాలు వైడ్ ప్లాట్ నెంబర్లు 58, 77, 78, 85 & 86 శ్రీ ముసులూరి సురేష్ గారి పేరున కలవు. దిగువ హద్దులు:
1వ ఐటమ్: 163.65 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 58 నకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-28.11 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 59-50.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 57-30.0 అడుగులు, **ఉత్తరం:** ఇతరుల స్థలం-50.0 అడుగులు.
2వ ఐటమ్: 238.33 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 77 నకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 86-33.0 అడుగులు, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-65.0 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 78-65.0 అడుగులు.
3వ ఐటమ్: 238.33 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 78 నకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 85-33.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 77-65.0 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 79-65.0 అడుగులు.
4వ ఐటమ్: 282.87 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 85 నకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.5 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 86-74.0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 78-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 84-79.04 అడుగులు.
5వ ఐటమ్: 263.35 చ. గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 86 నకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-33.05 అడుగులు, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-68.09 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 77-33.00 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 85-74.0 అడుగులు.

రిజర్వు ధర (రూ.): రూ. 17,80,000/-, ధరావత్తు ధర (రూ.): రూ. 1,78,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ నెం. 8885644617 (మేనేజర్), మెయిల్ ఐడి: ubin0564061@unionbankofindia.bank.in లలో సంప్రదించవచ్చు.

తేది: 10-12-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

CHANGE OF SURNAME

I, PATHAN AYESHA NUSRAT W/o Pathan Dasthagir khan, R/o.Door No: 15-3-90, Israilpet, 2nd Line, Near Mosque, Kothapet, Guntur District-522001, AP, have Changed my name from Pattan Ayesha Nusrat(Old Name) to PATHAN AYESHA NUSRAT(New Name) for all purposes.

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL CIVIL JUDGE(SENIOR DIVISION) :: GUNTUR
E.P. No. 74/2023 in O.S. No. 566/2015

Between:
M/s.Kalpataruvu Finances, A Partnership Firm Rep. By its Partner Pattan. Jafferkhan. ...D.Hr
AND
Smt. Karumudi Sujatha & 2 Others ...J.Drs

పై నెంబరు ఇ.పి.లో యిస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన 1వ జె.డి.ఆర్. తాలుకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంచేయుటకు శ్రీ కోర్టు వారు **ది.21-01-2026**కి వాయిదా వేసినారు.కావున వేలంలో పాల్గోనదలచిన వారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

Schedule:Guntur Regd. Dt., Nallapadu Sub- Dt., Pothuru(V),Obulnaidupalem Panchayathi, Pothuru(V), D.No.145/B1 is being Bounded By: **East:** Dr. Seshu's (Aswini Nursing Home) Land, **South:**Siva Fastners, Guntur, Rep By its Pro. Karumudi Sujatha's Land,**West:** Land Sold by Gogisetty Lakshmamma's, **North :**Siva Fastners, Guntur, Rep By its Pro. Karumudi Sujatha's Land. Within the above boundaries an extent of Ac.0-80 cents of Agriculture sery Dry Land only.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి. హెచ్.ఆర్.విలువ:8,00,000/-
అమీనా విలువ:32,00,000/-
యు.0-80శెంట్లకి మార్కెట్ విలువ రూ.49,31,200/-
వేలం తేది:21-01-2026,
ఫర్దర్ హియరింగ్ :28-01-2026
నోట్: ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

కళ్యాణి కృష్ణమూర్తి, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
సీతారామ్నగర్, 5వ లైను, గుంటూరు, సెల్ : 9440260914

IN THE COURT OF THE HONOURABLE 3RD ADDITIONAL CIVIL JUDGE AND J.M.F.C., HOSAPETE
Cri.M.C.No : 1780/2025

Bethapudi Bhavana Mythili & another ...Petitioners
VS
The Municipal Commissioner -cum-Registrar of Birth & Deaths City Municipality, Hosapete, ... Respondent
To.
Whom so ever it may concern.

WHEREAS the above named petitioners (1) Bethapudi Bhavana Mythili D/o Late Bethapudi Bulli Ankamma Rao, aged about 20 years, R/o No.7-119/1 Mandadam, Guntur, Andhra Pradesh, 522503, mentally unsound represented by guardian her father's sister's son Vemuri Vinay aged about 28 years, R/o No.3-503/1. Makkevari Peta, Near New Water Tank, Navuluru Mangalagiri, Nowlur (Rural)Guntur, Andhra Pradesh 522503 (2) Bethapudi Akira Rahul son of Late Bethapudi Bulli Ankamma Rao, aged about 19 years, student R/o No.7-119/1 Mandadam, Guntur, Andhra Pradesh, 522503 have filed the petition under section 13(3) of Registration of birth and death Act, seeking the direction of this court to issue direction to the respondent to enter the date of death of their mother Bethapudi Jaya Seela wife of Late Bulli Ankamma Rao died on 16-10- 2021 at Deepali Hospital, Basaveswara Badavane, Hosapete.

WHEREAS, if any persons interested with respect to the above proceedings are hereby noticed to appear in this court in person or by pleader duly able to answer all material question relating to the said petition on 24/01/26 at about 11-00 A.M, otherwise the matter will be heard and determined.

Given under my hand and seal of this court on this 08 day of 12/2025.

By order of the court.
K Sadananda
Advocate, HOSAPETE

దావా సమన్లు
IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No.242/2021

Between :
Canara Bank (e- Syndicate Bank), Guntur Main II Branch, Guntur, rep. by its Senior Manager ……Plaintiff
And
M/s Vennela Ladies Hostel,Rep.by it"s Prop.Ravuri Anjamma& Others ….Defendants

To,
D-1. M/s. Vennela Ladies Hostel, Rep. by its Prop. Ravuri Anjamma, W/o. Ravuri Mohan Rao. (Borrower),R/o. D.No.26-3-334, Ashok Nagar, 4/3, Ward 38, Guntur - 522006
D-2: Ravuri Anjamma, W/o. Ravuri Mohan Rao. (Borrower),R/o. Dr.No.29-6-618, 2/15 Brodipet, Guntur-522002.
D-3: Damarla Sivanarayana, S/o. Bapaiah. (Guarantor),R/o. Dr.No.4-22-61D, Muthyala Reddy Nagar, 4th Lane, Koretipadu, Guntur-522002.

పై నెంబరు దావాలో వాది, బ్యాంక్ వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది:22-12-2025** కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:02-01-2026

శానం పద్మజ,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No.724/2021

Between:
UCO Bank, Main Branch,9/1 Arundelpet, Guntur City, Rep. by its Chief Manager
… Plaintiff
And
Gandikota Sam ba Siva Rao
……Defendant

To
Gandikota Samba Siva Rao, S/o. Suri Babu,R/o. Dr.No.7-16-86, 9th Line, Valluri Varithota, Donka Road, Guntur - 522 503.

పై నెంబరు దావాలో వాది , బ్యాంక్ వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:07-01-2026 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:07-01-2026

శానం పద్మజ,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: GUNTUR
O.S. No.128/2020

Between :
UCO Bank, Main Branch,9/1 Arundelpet, Guntur City, Rep. By its Chief Manager
… Plaintiff
And
Gona Daniyelu & Another.
….. Defendants

To,
D-1:Gona Daniyelu,S/o.Yesu,
D-2:Gona Mary,W/o.Daniyelu,Both are R/o.Dr.No.3-9-781,10thLane,Rajeev Gandhi Nagar,Ward No.7,Guntur-522002.

పై నెంబరు దావాలో వాది, బ్యాంక్ వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:15-12-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:15-12-2025

శానం పద్మజ,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE V ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 93/ 2024

Between:
Srinivasa Rao Siddha,Prop.of Sri Srinivasa & Co. ...Plaintiff
And
Induri Nagarjuna Reddy..... Defendant
To.
Induri Nagarjuna Reddy,S/o.Late Konda Reddy, R/o.Brugubanda, Sattenapalli, Guntur Dt-522 403.

పై నెంబరు దావాను వాది,తనకు రావాల్సిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:15-12-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-12-2025

గరికపాటి అంకమ్మ రావు,
మంజూర్ అహ్మద్ షేక్,
వాది తరపు అడ్వకేట్స్,
4/19 బ్రాడీపేట, గుంటూరు.

రోజురోజుకూ పెరుగుతూ వణికిస్తున్న చలి

ప్రజాశక్తి – సత్తెనపల్లి రూరల్ : చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు గజగజా వణుకుతున్నారు. రాత్రి వేళల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గటంతో చలి ఎక్కువవుతోంది. చలిగాలులకు ప్రజలు రాత్రి 8 గంటలకే ఇంటికి చేరుకుంటున్నారు. ఉదయం 8 గంటల వరకు చలి తీవ్రంగానే ఉంటుండడంతో పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులతోపాటు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. చలి నుండి ఉపశమనం కోసం కొంతమంది చలి మంటలు వేసుకుంటున్నారు.

ప్రోత్సాహకాలిస్తామని ప్రచారాలు..
నిధులివ్వక రైతుకు ఇబ్బందులు..

ప్రజాశక్తి – నకరికల్లు : మొక్కల పెంపకం చేపడితే అందుకు ప్రోత్సాహకాలు అందిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం చేసే అధికారులు క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మండలంలోని చేజర్ల గ్రామానికి చెందిన నాదెండ్ల వెంకటేశ్వరరావు నాలుగున్నర ఎకరాల్లో బత్తాయి మొక్కలను సాగు చేశాడు. వీటి సంరక్షణ కోసం ఉపాధి హామీ కింద రావాల్సిన ప్రోత్సాహకాలు మూడేళ్ల పాటు రైతు ఖాతాలోనే ప్రభుత్వం జమ చేయాల్సి ఉంటుంది. అయితే ఒకేడాది వేసి మిగతా రెండేళ్లూ వేయలేదని, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని బాధిత రైతు వాపోతున్నాడు. తనకు రావాల్సిన నగదును బీనామీ ఖాతాకు జమచేసి ఆ డబ్బును ఉపాధి హామీ కార్యాలయం ఉద్యోగులే పంచుకున్నారని ఆరోపిస్తున్నారు. నగదు జమ కాకపోవడంపై జిల్లా అధికారికి ఫిర్యాదు చేయగా ఆయన సత్వరం జమ చేయాలని మండల అధికారులను ఆదేశించారని, అయినా వారు పట్టించుకోవడం లేదని బాధిత రైతు చెబుతున్నారు. దీనిపై ఏపీడీ నారాయణను సంప్రదించగా ప్రభుత్వ నిబంధన మేరకు త్వరలోనే జమ చేస్తామని చెప్పారు.

ఆఫ్టాల్ అడ్వకేట్.. అన్న సిఐపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి – సత్తెనపల్లి టౌన్

న్యాయవాది వృత్తిని కించిపరుస్తూ న్యాయవాదిని పరుష పదజాలంతో దూషించిన హిందూపురం సిఐపై చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు న్యాయస్థానాల పరిధిలోని న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులు బహిష్కరించి న్యాయదేవత విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ అబ్దుల్ రహీంను సిఐ 'ఆఫ్టాల్ అడ్వకేట్' అని న్యాయవాద వృత్తిని కించపరచటమే కాక దూషించారని అన్నారు. సిఐపై శాఖా పరమైన చర్యలను తీసుకోవాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, ఎం.వెంకట చలపతిరావు, ఎం.లింగారెడ్డి, ఎన్.వేణుగోపాల్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్.మణిబాబు, న్యాయవాదులు కె.వీరభాస్కరరెడ్డి, డి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబురావు, బి.శ్రీనివాస బాబు, పి.హరిమణికంఠ, యు.విద్యాసాగరరెడ్డి, ఆర్.నరసింహరావు, షేక్ నాగూర్, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శిల్ప కళాకారులకు హ్యాట్సాఫ్ : కలెక్టర్

శిల్పాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి – దుర్గి

దుర్గి హస్త కళల నైపుణ్య శిల్ప కళాకారులకు హ్యాట్సాఫ్ అని పల్నాడు జిల్లా కలెక్టర్ కతిక శుక్లా అన్నారు. దుర్గిలోని నాగార్జున శిల్ప కళాశాలలో హస్త కళాకారులకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కిల్స్‌తో రెండు నెలలు శిక్షణ ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన నేషనల్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను కలెక్టర్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ హ్యాండి క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్రంలోని హస్తకళారంగ అభివృద్ధి, కళాకారుల సంక్షేమం, హస్తకళల విక్రయాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్‌డిపి పథకం క్రింద 30 మంది కళాకారులకు రెండు నెలలు డిజైన్ అండ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెక్నికల్ డిజైన్నర్ సమీర్ రంజన్ మాట్లాడుతూ ఈ శిక్షణ స్టోన్ కార్వింగ్ కళపై ఫిబ్రవరి 11 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఆధునిక డిజైన్ భావనలను, మెరుగైన సాంకేతికతలతో అధునాతన చెక్కుదల పద్ధతులతో నేర్చుకుంటారన్నారు. ఇది సాంస్కృతిక పరిరక్షణ తోపాటు స్థిరమైన జీవనోపాధి పెరుగుదలకు దోహదం చేస్తుందన్నారు. శిల్ప కళాకారులకు ఇళ్ల స్థలాలు లేవని కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల జోళ్లు అందించాలని, కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కలెక్టర్‌ను కళాశాల నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి కోరారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు చెన్నుపాటి సీతారామయ్యను సత్కరించారు. ఆర్‌డిఒ మురళీకృష్ణ. తహసీల్దార్ కరుణ కుమార్, ఎంపిడిఒ సుగుణ, డాక్టర్ దిలీప్, డిప్యూటీ ఎంపిడిఒ రాజు, లేపాక్షి సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఐఐసి భూముల్లో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి – మాచర్ల రూరల్

మండలంలోని రాయవరం గ్రామ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పల్నాడు జిల్లా కలెక్టరు కృతిక శుక్లా శుక్రవారం పరిశీలించారు. గ్రామ పరిధిలోని 207 ఎకరాలు భూములను పరిశ్రమల స్థాపన కోసం ఎపిఐఐసి కేటాయించింది. ఈ భూముల్లో రోడ్లు, నీరు, విద్యుత్ వంటి

అభివృద్ధి పనుల వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా పరిశ్రమల స్థాపనకు సహాయపడుతుంది. వాటికి సంబంధించిన భూములను, అప్రోచ్ రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ తనిఖి చేసి, పలు సూచనలు చేశారు. కార్యక్రమములో గురజాల ఆర్‌డిఒ వి.మురళికృష్ణ, తహశీల్దార్ బి.కిరణ్ కుమార్, మండల సర్వేయర్ యస్.సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

నాయకురాలు నాగమ్మ దేవాలయ సందర్శన

ప్రజాశక్తి–దాచేపల్లి

మండలంలోని గామాలపాడు గ్రామంలో నాయకురాలు నాగమ్మచే 11వ శతాబ్దంలో నిర్మించిన చెన్నమల్లికార్జునస్వామి ఆలయాన్ని కలెక్టర్ సందర్శించగా ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో నాడు నిర్మించిన శివాలయం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో ఇటీవల టిటిడి బోర్డ్ సభ్యులు జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పున:నిర్మాణం చేపట్టగా కలెక్టర్ పరిశీలించారు. ఆర్‌డిఒతోపాటు తహశీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, కమిటి సభ్యులు బెహరా శ్రీనివాస్, జంగా సురేష్, బత్తుల వెంకయ్య పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడితే ఏ సమస్యకైనా పరిష్కారం

సభలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి – క్రోసూరు

దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు బాధిత రైతుల సంఘం ఆధ్వర్యంలో రెండేల్లు పోరాడి నష్ట పరిహారం సాధించిన సందర్భంగా దొడ్లేరు షాదిఖానాలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజల గురించి పట్టించుకోని నేపథ్యంలో ప్రజాసంఘాల ద్వారా పోరాడి విజయం సాధించడం స్ఫూర్తినిచ్చిందన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.విజయకుమార్ మాట్లాడుతూ గతంలో బంగారం దాచుకోవడానికి, పంట పెట్టుబడి అవసరాలకి తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే విషయంలో బ్యాంకుల్లో భరోసా ఉండేదని, కొన్నేళ్లుగా ఈ పరిస్థితిలో మార్పు రావడానికి కారణం పాలకుల విధానాలేనని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు సేవచేసే విధంగా పాలకులు మారుస్తున్నారని విమర్శించారు. ఇటీవల తుపాను వల్ల పంటలు దెబ్బతిన్నా రైతులను అదుకోవడానికి పాలకులు ముందుకు రాలేదని, దీనిపై రైతులు ఐక్యంగా పోరాడితే ఫలితం ఉంటుందనేందుకు దొడ్లేరు రైతుల పోరాటం ఉదాహరణని చెప్పారు. కౌలురైతు సంఘం జిల్లా నాయకులు టి.హనుమంతరావు మాట్లాడుతూ ఐక్యంగా నిలబడితే ఏ సమస్యనైనా పరిష్కరించుకోచ్చని చెప్పారు. పంటలకు మద్దతు ధరలు, నీటి సమస్య పరిష్కారం కోసం సాగే పోరాటాల్లోనూ రైతులు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎ.ఆంజనేయులు, ఆర్.వెంకటేశ్వర్లు, ఏపూరి వెంకటేశ్వర్లు, కె.గోపికృష్ణారెడ్డి, ఎం.పౌలు, జి.ఎలిశమ్మ, షేక్ జాన్‌బి, సిలార్, ఈశ్వర్‌రెడ్డి, రఫూఫ్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

యుటిఎఫ్ మోడల్ పేపర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి–పల్నాడు జిల్లా

పదో తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ ప్రచురించిన మోడల్ టెస్ట్ పేపర్లను నరసరావుపేటలోని పల్నాడు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఒ పివిజె రామారావు శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు విద్యార్థుల కోసం యూటిఎఫ్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించిన స్టడీమెటీరియల్, మోడల్ పేపర్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలు బడి బాగు కోసం ప్రభుత్వ బడి అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం

ప్రశంసనీయమని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు మాట్లాడుతూ ప్రతిఏటా రూపొందిస్తున్న ఈ మోడల్ పేపర్లు విద్యార్థులకు అధిక మార్కులు సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. దీన్ని చదివినవారు 80 శాతం మార్కులు సాధిస్తూ కార్పొరేట్ పాఠశాల విద్యార్థులతో పోటీపడుతున్నారన్నారు. యుటిఎఫ్ నాయకులు ఎ.భాగేశ్వరిదేవి, ఎన్.సుందరరావు,టి.వెంకటేశ్వర్లు, కె.తిరుపతిస్వామి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలిచ్చేందుకు ఏర్పాట్లు

968 దరఖాస్తుల్లో 204 మందికే అర్హత : ఆర్‌డిఒ

ప్రజాశక్తి – యడ్లపాడు : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని నరసరావుపేట ఆర్డీవో మధులత చెప్పారు. మండలంలో శుక్రవారం పర్యటించిన ఆమె తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం జగ్గాపురంలో ఎస్సీ కాలనీ వాసుల కోసం గతంలో ప్రభుత్వం సేకరించిన ఇళ్ల స్థలాలను పరిశీలించి పంపిణీ చేసినవారి జాబితాపై వివరాలు అడిగారు. ఇళ్ల స్థలాల సమస్యలపై స్థానికులు ఆర్‌డిఒకు విన్నవించగా అర్హులను గుర్తించి వేగవంతంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ చెప్పారు. గతంలో జాబితాను పరిశీలిస్తామని అయితే స్థలాలు లేని వారంతా తాజాగా ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మండలం పరిధిలో 12 గ్రామ సచివాలయాల ద్వారా 968 మంది ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోగా వీరిలో 204 మందే అర్హులుగా గుర్తించామన్నారు. స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాల కొద్ది స్థలంలోనే నిర్మించారని దానిని పునరుద్ధరించాలని, అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత భవనం నిర్మించాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ జె.విజయశ్రీ, ఆర్ఐ సుబ్బారావు, డిటి అనురాధ, మండల సర్వేయర్ సురేంద్రనాథ్, టిడిపి నాయకులు ఎం.నాగేశ్వరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పత్తి దొంగలతో రైతుల బెంబేలు

ప్రజాశక్తి – సత్తెనపల్లి రూరల్

ఆరుగాలం కష్టపడి పండించిన పంట దొంగల పాలు కావడంతో పత్తి రైతులు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని గుడిపూడి గ్రామంలో కూలీలు మాదిరిగా పొలాల్లో పత్తిని దొంగిలిస్తున్న ఐదుగుర్ని సత్తెనపల్లి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధిక వర్షాల కారణంగా పత్తి పంట దెబ్బతింది. ఎకరానికి ఐదు గంటల నుంచి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. పండిన కొద్దో గొప్పో పత్తి పంటను దొంగలిస్తున్నారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఐదుగురు మహిళలు ఆటోలో వెళ్లి కూలీలు మాదిరిగా పత్తి తీస్తున్నారు. పొలం వెళ్లిన రైతు మహిళలు పత్తి తీయటం గమనించి వారిని పట్టుకుని సత్తెనపల్లి రూరల్ పోలీసులకు అప్పగించారు వారి దగ్గర నుంచి పత్తి గోతాలను స్వాధీనం చేసుకున్నారు. కొంతమంది తెల్లవారుజామున చేలల్లో పత్తిని చోరీ చేస్తున్నారు. మరి కొంతమంది రాత్రి వేళల్లో దొంగిలిస్తున్నారు.

గ్రానైట్‌ను తరలిస్తున్న 8 లారీలు స్వాధీనం

ప్రజాశక్తి–దాచేపల్లి

పరిమితికి మించి అక్రమంగా రవాణ చేస్తున్న 8 గ్రానైట్ లారీలను పొందుగుల అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద దాచేపల్లి సిఐ పి.భాస్కర్ శుక్రవారం స్వాధీనం చేసుకుని దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇవి బాపట్ల జిల్లా మార్కూరు నుండి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రలకు తరలివెళ్లున్నట్లు గుర్తించారు. మైనింగ్ అధికారులు కొలతలు వేసి అదనపు పరిమాణం ఆధారంగా అపరాధ రుసుం విధిస్తామని మైనింగ్ అధికారులు తెలిపారు.

14న ఖోఖో జిల్లా జట్ల ఎంపికలు

ప్రజాశక్తి – నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని వంగా వెంకటరెడ్డి జెడ్‌పి పాఠశాలలో ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి ఖోఖో జూనియర్, సీనియర్, బాల బాలికల జట్ల ఎంపికలు జరుగుతాయని ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ చింతా పుల్లయ్య శుక్రవారం తెలిపారు. జూనియర్ విభాగంలో పాల్గొనేవారు 18 ఏళ్లలపు ఉండి, ఎత్తు సెంటీమీటర్లలో, బరువు కేజీలలో 250 పాయింట్లు ఉండాలని తెలిపారు. వారి వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. సీనియర్ విభాగంలో ఎంపికైన అభ్యర్థులు ఈనెల 24, 25, 26 తేదీల్లో కృష్ణా జిల్లా గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని, వివరాల కోసం ఫిజికల్ డైరెక్టర్ ఝాన్సీరాణి ఫోన్: 9949533234కు సంప్రదించాలని సూచించారు.

కృష్ణాయపాలెంలో

మంగళగిరిలో

నిమ్మగడ్డ నిన్ను మరవదు మంగళగిరి ఎర్రగడ్డ

రామ్మోహనరావు ఆశయసాధనకు కృషి చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి – మంగళగిరి రూరల్

పీడిత ప్రజల ప్రియతమ నాయకులు, సిపిఎం గుంటూరు జిల్లానేత, మంగళగిరి మాజీ శాసనసభ్యులు నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు 17వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆయన స్వగ్రామమైన కృష్ణాయపాలెంలో ఆయన విగ్రహానికి శుక్రవారం నాడు సిపిఎం రాజధాని డివిజన్ నేతలు, ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి లర్పించారు. ఈ సందర్భంగా వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నిమ్మగడ్డ 17వ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ నిమ్మగడ్డ నీ ఆశయాల స్ఫూర్తితో మునుముందుకు సాగుతాం, నేటి యువతకు నీవు మార్గదర్శకం అన్నారు. ఉన్నత విద్యనభ్యసించి ప్రజాసేవకే అంకితమైన పీడిత ప్రజల ప్రియతమ నేత నిమ్మగడ్డ నిజాయితీగా, నిస్వార్థ ప్రజా సేవకుడిగా, పేదలకు, రైతు లకు, కార్మికులకు కొండంత అండగా నిలిచిన నిమ్మగడ్డ మృతి ఈరోజుకి మంగళగిరి నియోజకవర్గ ప్రజలు జీర్ణించు కోలేని పరిస్థితిలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు అని అన్నారు. మంగళగిరి సమితి అధ్యక్షుడిగా, మండల అధ్యక్షుడిగా, మంగళగిరి శాసనసభ్యుడిగా, సిపిఎం జిల్లా నేతగా, రైతు సంఘం రాష్ట్ర నేతగా ఏ బాధ్యతలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చిన నిమ్మగడ్డ నిన్ను మరువదు మంగళగిరి ఎర్రగడ్డ అని కొనియాడారు. విద్య ద్వారానే కుటుంబాలు అభివృద్ధి అవుతాయనే దృఢ సంకల్పంతో పాఠశాలల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అన్ని గ్రామాలలో పాఠశాలలు నిర్మించిన ఘనత నీకే దక్కు తుందని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిం చేందుకు డొంక రోడ్లు, వంతెనలు, కాలపల మరమ్మతులు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు తెచ్చి రైతు బాంధవుడు అయిన నిమ్మగడ్డ అని గుర్తు చేశారు. నిమ్మగడ్డ మ తి చెంది 17 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ఆయన చేసిన ప్రజా సేవలను మరవని మంగళగిరి నియోజకవర్గ ప్రజానీకం ఎర్రజెండా వెలుగులో కడదాకా నిరంతరం ప్రజాసేవకే అంకితమైన నీ జీవితం మాకు ఆదర్శమని చెప్పారు. పిడిత, తాడిత, శ్రామిక వర్గం కోసం నీవెత్తిన ఎర్రజెండాను ఎన్ని ఆటంకాలు ఎదురైనా, వాటిని ఎదుర్కొని నీ ఆశయ స్ఫూర్తిమును ముందుకే తీసుకెళ్తామని, నువ్వు చూపిన బాటలోనే ప్రజా సేవకు పునరంకితమవుతామని నీ 17వ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని రవి అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ,తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై కలకత్తా వెళ్లి కంపెనీ యాజమాన్యంతో నిమ్మగడ్డ చర్చలు జరిపి కార్మికులసమస్య పరిష్కారానికి ప్రయత్నం చేశారని అన్నారు. నేటి పాలకులు ఎసిసి కార్మికుల సమస్యల ను పట్టించుకోవడంలేదని అన్నారు. నిమ్మగడ్డ చొరవతో తాడేపల్లి ప్రాంతంలో వందలాదిమంది పేదలు ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకొని నేటికీ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఎర్రబాలెం స్మాల్ స్కేల్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ కార్యదర్శి ఎస్ రామరాజు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంటే ఎలా ఉండాలో నిమ్మగడ్డ రామ్మోహన్ రావుచూసి నేర్చుకోవాలని అన్నారు. నిరాడంబర జీవితం కొనసాగించిన నిమ్మగడ్డ ప్రజలందరికి తలలో నాలుకల మెలిగారని అన్నారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ రామ్మోహన రావు సతీమణి శ్రీమతి లక్ష్మీ సామ్రాజ్యం, సోదరులు నిమ్మగడ్డ రమేష్ నిమ్మగడ్డ మురళీ కృష్ణ, కుమారులు నిమ్మగడ్డ బాల ప్రకాష్, దినకర్, కొరిటాల రాంబాబు, సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఈమని రామారావు టి బక్కిరెడ్డి కుంభ ఆంజనేయులుషేక్ జానీ అత్తలూరి వీర వెంకయ్య నండూరి శ్రీరామమూర్తి కే రామకృష్ణ ఆర్వి రాఘవయ్య పి గాంధీ, వి.పార్థసారథి భీమిరెడ్డి రవీంద్ర బాబు పాల్గొన్నారు. తొలుత ప్రజా నాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆల పించారు.

ప్రజాశక్తి – మంగళగిరి రూరల్ : రైతు సంఘం నాయకులు మంగళగిరి మాజీ శాసనసభ్యులు నిమ్మగడ్డ రామ్మోహన రావు 17 వర్ధంతి ఆత్మకూరు గ్రామంలోని నిమ్మగడ్డ రామ్మోహన రావు నగర్ లో వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా

ఆత్మకూరులో

రామ్మోహనరావు విగ్రహానికి శాఖ కార్యదర్శులు గడ్డం అజయ్ కుమార్ బిట్రా రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సిఐటియు అఖిలభారత మహాసభలు సందర్భంగా సిఐటియు జెండాను చేనేత కార్మిక సంఘం నాయకులు చిట్టేల సీతారామాంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం పనిచేసిన ధన్యజీవి నిమ్మగడ్డ రామ్మోహనరావు, నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడవడమే నిజమైన నివాళిలని అన్నారు. కార్యక్రమంలో ఆనందం బాబ్జి సుబ్ర హ్మణ్యం గిరిధరరావు ఎం సంధ్య సురేష్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – మంగళగిరి

సిపిఎం జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం నాయకులు మాట్లాడుతూ అన్నారు. నిమ్మగడ్డ రామ్మోహనరావు 17వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిమ్మగడ్డ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు ధనిక కుటుంబంలో జన్మించినప్పటికీ పేద ప్రజల కోసం నిరంతరం పాటుపడిన మహనీయుడు అన్నారు. మంగళగిరి పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ నిమ్మగడ్డ ప్రజా ప్రతినిధిగా ఉంటూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం మంగళగిరిలో ఉన్న ప్రజాప్రతినిధిని కలవడానికి అపాయింట్మెంట్ దొరకని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ ప్రభుత్వం రాజ్యమేలుతుందని అన్నారు. రైతాంగానికి అనేక నష్టాలు కలిగించే భూ సమీకరణ విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై అనేక భారాలు వేస్తుందని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఈ నియోజక వర్గంలో పనిచేసే అన్ని గ్రామాల్లోనూ పాఠశాలను నిర్మించడం జరిగిందని అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిమ్మగడ్డ రామ్మోహనరావు ప్రజాప్రతినిధిగా పనిచేసినప్పుడు అన్ని గ్రామాలకు డొంక రోడ్లను, తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నిమ్మగడ్డ రామ్మోహన్ రావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. తొలుత సిపిఎం జెండాను సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య ఆవిష్కరించారు. నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు విగ్రహానికి సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, పూలమాలవేసి నివాళ లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై కమలాకర్, ఎం బాలాజీ, సిపిఎం పట్టణ నాయకులు ఎం చలపతిరావు, టి శ్రీరాములు, ఎస్ గణేష్, ఎం చంద్రారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు టి శ్రీనివాసరావు, షేక్ జానీ బాషా, ఎస్ కోటేశ్వరరావు, ఎం రాంబాబు, కే బుజ్జి బాబు, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు.

బస్సుల పునరుద్ధరణ

ప్రజాశక్తి – తెనాలి

అనివార్య పరిస్థితుల్లో రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించినట్లు గుంటూరు టు డిపో మేనేజర్ శుక్రవారం తెలిపారు. గుంటూరు నుంచి నందివెలుగు మీదుగా తెనాలి వెళ్లే మధ్యాహ్నం 3.50, సాయంత్రం 6.30 సర్వీసులను ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు పునరుద్ధరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు గమనించి బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదాల స్పాట్‌ల గుర్తింపునకు కసరత్తు

ప్రజాశక్తి–గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక రోడ్డు భద్రతా చర్యలు చేపట్టినట్టు జిల్లా ఎస్పి వకుల్‌జిందాల్ తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారులు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై 334 కేసులు నమోదు చేసి రూ.2,54,755 జరిమానా విధించారు. ఇటీవలి కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని, ఆ రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను, నియంత్రించడానికి చేపట్టవలసిన రోడ్డు భద్రత చర్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలుగా నల్లపాడు, వెస్ట్ ట్రాఫిక్, తాడేపల్లి, ఈస్ట్ ట్రాఫిక్, మేడికొండూరు, పెద్ద కాకాని,మంగళగిరి రూరల్, చేబ్రోలు, మంగళగిరి టౌన్, తాడికొండ పోలీసు స్టేషన్‌ల పరిధిలో పలు ప్రాంతాలను గుర్తించారు.

నల్లమడ వాగు ఆధునీకరణ కోసం

భూసేకరణ నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి – పెదనందిపాడు

కాకుమాను మండలంలో నల్లమడ వాగు ప్రవాహ పరిధిలోని కొమ్మూరు, కొండపాటూరు, రేటూరు గ్రామాలలో పంట పొలాలు, గ్రామాలు అధిక వర్షాలు, వరదలతో ముంపుకు గురవుతున్న నేపథ్యంలో వాగు కట్టల ఆధునీకరణ కొరకు ప్రభుత్వం వారు భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేశారని మండల తహశీల్దార్ బి వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం మండలంలోని విఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో తహశీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొమ్మూరు గ్రామం నందు 24.70 ఎకరాలు ప్రైవేటు భూమి, 6.57 ఎకరాలు ప్రభుత్వ భూమి, కొండపాటూరు గ్రామం నందు 42.96 ఎకరాల ప్రైవేటు భూమి, 17.18 ఎకరాల ప్రభుత్వ భూమి, రేటూరు గ్రామం నందు 44.87 ఎకరాల ప్రైవేటు భూమి, 7.28 ఎకరాల ప్రభుత్వ భూమిని మండలంలో భూసేకరణ చేయనున్నట్లు తెలిపారు. కాకుమాను మండలానికి భూసేకరణ అధికారిగా గౌరవ తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాను నియమించారని తెలిపారు. ఇరిగేషన్, రెవిన్యూ మరియు సర్వే శాఖ వారు కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించ వలసి ఉన్నదని పేర్కొన్నారు. కావున సదరు విషయంపై ఎటువంటి అలసత్వం లేకుండా రైతులు వివరములతో అందుబాటులో ఉండవలసినదిగా తహశీల్దార్ వెంకటస్వామి సూచించారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్ జి. శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు

1.150 కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి–గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల రవాణా, విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు పశ్చిమ విభాగం డిఎస్పి కె. అరవింద్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బ్రాడిపేట 1వ లైనులోనీ నిర్మానుష ప్రదేశంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారం మేరకు అరండల్‌పేట సిఐ ఆరోగ్య రాజు తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారని తెలిపారు. బొంగరాల బీడుకు చెందిన పాలపర్తి కిరణ్, నంద్యాలకు చెందిన కె.సందీప్ నాయక్, సంపత్ నాయక్ అనే ముగ్గురు యువకులు విశాఖ జిల్లా అరకు సమీపంలోని పాడువ గ్రామానికి చెందిన 'డాన్' అనే వ్యక్తి నుండి 3 కిలోల గంజాయిని, రూ.15,000కు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అందులో 2 కిలోలు చిన్న పొట్లాలుగా విక్రయించి, మిగిలిన 1 కిలోను అమ్మడానికి గుంటూరు పట్టణానికి తీసుకువచ్చినట్లు ఒప్పుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు. సిఐ ఆరోగ్యరాజుతో పాటు హెడ్ కానిస్టేబుళ్ల మల్లిఖార్జున రావు, భూపతి, మస్తాన్ వలి, కానిస్టేబుల్ సేతులను జిల్లా ఎస్పి వకుల్ జిందల్, డిఎస్పి అరవింద్ అభినందించారు.

మాట్లాడుతున్న డాక్టర్ సిరిచందన, జాఫ్రిన్ తదితరులు

యూనివర్సల్ హెల్త్ కవరేజ్ దినోత్సవం

ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరి చందన, డాక్టర్ జాఫ్రిన్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా. శ్యామసన్, న్యాయవాది సూరె వీరయ్య, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. డాక్టర్ సిరిచందన మాట్లాడుతూ ఆరోగ్య సేవలు మరియు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి మరియు హెల్త్ ఇన్సూరెన్స్ గురించి వివరించారు. న్యాయవాది సూరే వీరయ్యయ మాట్లాడారు.

రాజీ మార్గమే.. రాజా మార్గం..

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక సాంబశివ నగర్లో గల కోర్టు నందు నేడు (శనివారం) మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యం లో మెగా లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని చిలకలూరిపేట న్యా యమూర్తి నరేంద్ర రెడ్డి తెలిపారు.ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఏళ్ల త రబడి పెండింగులో ఉన్న కేసులును పరిష్కారం చేయడం జరుగుతుం ద న్నారు. నియోజకవర్గ పరిధిలోని కక్షి దారులు ఈ మెగా లోక్ అదాలత్లో పాల్గొని కేసులు పరిష్కారం చేసుకో వచ్చుని వివరించారు. రాజీ మార్గమే రాజ మార్గమమని తెలిపారు.

పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం బాటలు..!

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గ పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం పటిష్ట బాటలు వేస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులకు కలిపే అప్రోచ్ రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 11 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా వెల్దుర్తి మండలంలో ఎర్రబాలెం, మాచర్ల మండల పరిధిలోని ముత్యాలంపాడు నుంచి మంచికల్లు, దుర్గి మండలంలో మాచర్ల కారంపూడి రోడ్డు నుంచి నిదానంపాడు వయా రాజానగరం, కారంపూడి మండలంలో మాచర్ల - నరసరావుపేట రోడ్డు నుంచి చినగార్లపాడు వయా చింతపల్లి నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

కత్తి మహేష్‌కు నివాళులు

ప్రజాశక్తి - క్రోసూరు

కత్తి మహేష్ కు ప్రశ్న అతని ఆయుధం. అతని పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాల సెంటర్ వద్ద కత్తి మహేష్ చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హోనర్బుల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు మాట్లాడుతూ కత్తి మహేష్ మృతి బాధకరమన్నారు. బీఎస్పీ అధ్యక్షులు గనపల్లి రాజశేఖర్ సాహెబ్, ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తీర్ణాధికారి శిఖ శ్యాంసన్. చింతపల్లి శ్రీధర్. శిఖ తిమోతి. షేక్ మస్తాన్. సూపర్వైజర్ శివుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - నరసరావుపేట

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి, పలు విద్యా సంస్థలు, విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలకు ఎస్పి కృష్ణారావు శుక్రబారం బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ, పోలీస్ శాఖేతర విద్యార్థిని - విద్యార్థులకు బహుమతులు అందించారు.విజేతలను ఎస్పి అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పోటీ పరీక్షల్లో పాల్గొని మరిన్ని బహుమతులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో ఏఆర్ అదనపు ఎస్పవి సత్తిరాజు, ఏఆర్ డి.ఎస్.పి మహాత్మా గాంధీరెడ్డి , వెల్ఫేర్ ఆర్ఐ ఎల్. గోపీనాథ్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్పి కృష్ణారావు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

వితినపత్రాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్‌కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవం

ప్రజాశక్తి - మాచర్ల

సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల వారు న్యాయ అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. జడ్జిలు శ్రీనివాస్ కళ్యాణ్, ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్యం అందుబాటులో ఉండాలని, ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా ఒక తీర్మానం చేసిందని తెలిపారు. ఈమేరకు డిసెంబర్ 12న ప్రతి సంవత్సరం సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ కె.వి.చారి, మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.రమేష్ బాబు, కార్యదర్శి పి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి ప్రశాంత్

గ్యాస్ డెలివరీ పారదర్శకంగా ఉండాలి...

మాట్లాడుతున్న సివిల్ సప్లయ్ అధికారి ప్రసాద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్యాస్ డెలివరీ పారదర్శకంగా ఉండాలని పల్నాడు జిల్లా సివిల్ సప్లయి అధికారి ఎం.వి.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్యాస్ డెలివరీ వ్యవస్థ, డెలివరీ బాయ్స్ ప్రవర్తన, దీపం-2 కార్యక్రమం అమలు వంటి అంశాలపై వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సానుకూల అభిప్రాయాలను డీలర్ల ముందుంచారు. "పాజిటివ్ పర్సెప్షన్" కోసం డెలివరీ బాయ్స్‌కు కఠిన ఆదేశాలు జారీ చేయాలని డిస్ట్రిబ్యూటర్లను ఆదేశించారు. పనితీరు మెరుగుపడని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త పర్యవేక్షణ విధానం వల్ల ఎల్పీజీ, రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

సంక్షేమ పథకాల అమలుపై ప్రచారం చేయాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

కూటమిప్రభుత్వ సుపరిపాలన, సిఎం చంద్రబాబు నాయకత్వ సమర్థత, సంక్షేమ పథకాల అమలుపై మహిళా సమాఖ్యల సభ్యులు, ప్రభుత్వ అనుబంధ విభాగాలైన మహిళా విభాగాలు ప్రచారం చేపట్టాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం స్థానిక టిడిడి కల్యాణ మండపంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడారు. అంగన్ వాడీ సిబ్బందికి స్మార్ట్ ఫోన్లు, పొదుపు సంఘాలకు చెక్కులను ప్రత్తిపాటి స్వయంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబా, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, ముద్దన నాగేశ్వరరావు, కందిమళ్ళ రఘురామారావు, పోపూరి రాఘవయ్య, పోపూరి రత్తయ్య, మద్దూరి శ్రీనివాసరెడ్డి, పోపూరి వెంకయ్య, ఆదయ్య, రాజా ప్రతాప్, విజయశ్రీ, హేమలత, నరేంద్ర, జరుగుల అంజేశ్వరరావు, గోనుగుంట్ల సీతారామయ్య, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

22న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - వినుకొండ

ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో మెగా జాబ్ మేళా జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను చీఫ్ విప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. వినుకొండ నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాబ్ మేళా ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు సోషల్ మీడియా ద్వారా లింకు పంపడం జరుగుతుందని ఆవ్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జాబ్ మేళా సమాచారాన్ని ప్రజలకు తెలియజవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరచాలని ఆయన కోరారు.

యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా పీసీహెచ్ నాసరయ్య

ప్రజాశక్తి - రెంటచింతల

యూటీఎఫ్ రెంటచింతల మండల అధ్యక్షునిగా పీసీహెచ్ నాసరయ్య, గౌరవాధ్యక్షునిగా జి.లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్. రత్నకిషోర్, ఆర్థిక కార్యదర్శిగా సునీల్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో జిల్లా నేతలు కూడా హాజరయ్యారు. నూతన అధ్యక్షులు నాసరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల టెట్ నుంచి ఇన్‌సర్వీస్ టీచర్లను మినహాయించాలని కోరారు. టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ కోత

ప్రజాశక్తి విలేకరులు

రెండవ శనివారం అయని నేడు జిల్లాలో క్రోసూరు, ఈపూరు, చిలకలూరిపేట, బెల్లంకొండ మండలాల్లోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అందతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. క్రోసూరు విద్యుత్ ఏఈ బసవరాలు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగ దారులందరూ విద్యుత్ శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రామారావును సన్మానిస్తున్న ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్ సిబ్బంది

డిఇఒ రామారావుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పల్నాడు జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా పి వి జె రామారావు ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ఆపస్మ) రాష్ట్ర ఉపాధ్యక్షులు భవనం నాగిరెడ్డి మరికొందరు నరసరావుపేట డిఇఒ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. రామారావును కలిసిన వారిలో సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కెఎస్ కె. మహబూబ్ సుభాని, కార్యదర్శి జి.శివకుమార్ రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు.

నందిరాజుపాలెంలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండలం నందిరాజుపాలెం గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటనలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి, తహశీల్దార్ ప్రవీణ్, ఎండిఓ సునీత, ఏపిఎం ఉషశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు అక్కల వెంకటరామిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు, సొసైటీ డైరెక్టర్ దుర్గారావు, సీతయ్య, మాజీ సర్పంచ్ హుస్సేన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వైసిపి మీడియా ప్యానలిస్టుగా చిట్టా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీడియా ప్యానలిస్టుగా పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన సీనియర్ నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. మీడియా ప్యానలిస్టుగా నియమితులైన చిట్టా విజయ భాస్కరరెడ్డికి పలువురు వైసీపీ నేతలు అభినందనలు తెలియజేశారు.

ధనం కన్నా మనసు ముఖ్యం..

ప్రజాశక్తి - రెంటచింతల

దాతృత్వ స్వభావం ఉన్నవారి చుట్టూ ఎప్పుడూ మంచి జరుగుతుంది. అవసరంలో ఉన్న ఒక్కరిని ఆదుకుంటే ఆ కుటుంబాన్ని నిలబెట్టినట్లే , దానం చేయటానికి ధనం కన్నా మనసు ముఖ్యమైనది అని ఫాదర్ గోవిందు బాలస్వామి అన్నారు.శుక్రవారం సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలోని పునీత చిన్న తేరేజమ్మ వసతి గృహంలో చలి తీవ్రతను ఎదుర్కొంటున్న నిరుపేద విద్యార్థులకు 55 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దుర్గా ప్రసాద్, ఫాతిమా మర్రెడ్డి, జయపాల్ రెడ్డి, సైదా రెడ్డి పాల్గొన్నారు.

ఇంటిలోకి దూసుకెళ్లిన లారీ

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని బోటు యార్డు సమీపంలో మినీ లారీ పిచ్చెక్కిందా నీ ల శుక్రవారం ఓ చిరు వ్యాపారి షాపుపైకి, ఓ పేదరాలి ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రూ లక్ష మేర ఆస్తి నష్టం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో షాపు, ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోటు యార్డ్ సమీపంలో నిత్యం వాహనాలు రద్దీగా తిరిగే అమరావతి, సాచి వలయం వెళ్లే ప్రధాన రహదారి పక్కన, టిఫిన్ బండితో కుటుంబాన్ని పోషించుకునే దుర్గ ఇంట్లోకి లారీ దూసుకెళ్లింది. పక్కనే చిరు వ్యాపారం నిర్వహించుకునే ఓ వ్యక్తి షాప్ పైకి వెళ్లి నిలిచిపోయింది. ఆ సమయంలో ఆ రెండు చోట్ల ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. లేనట్లయితే పెను ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. తాడేపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు విచారిస్తున్నారు.

స్క్రబ్ టైఫస్ ప్రాణాంతక వ్యాధి కాదు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్క్రబ్ టైఫస్ వ్యాధి కారకాలు పరిశీలించేందుకు ఐదుగురు సభ్యులతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసినట్లు అడిషనల్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి కె.వి.ఎన్.ఎస్. అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాధి సుబ్స్ అనే చిన్న కీటకం ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ సకాలంలో చికిత్స అందించినట్లయితే ప్రాణాంతక వ్యాధి కాదని తెలిపారు. ఈ వ్యాధి చలికాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందన్నారు. జాగ్రత్తలు పాటిస్తూ సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ డాక్టర్ పర్యవేక్షణలో చికిత్స పొందినట్లయితే తగ్గిపోతుందన్నారు. రాష్ట్రం లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టెస్ట్ కిట్లు మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

విద్యుత్ వినియోగదారులు సమస్యలను పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అదాలత్ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని సిఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సి ఆర్ డి ఏ ఎస్ ఈ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఇమ్మానియేల్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు పడుతున్న సమస్యలను రెండు సంవత్సరముల లోపే ఉన్న వాటిని మాత్రమే పరిష్కారం చేయబడుతుందని అన్నారు. ఎఫ్ పి పి సి ఏ చార్జీలు ఎన్నాళ్లు చెల్లించాలని అడగగా విద్యుత్తు కొనుగోలులో యూనిట్ రేట్లు తేడా వచ్చినంత వరకు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ సభ్యులు డి.కృష్ణానాయక్, కె.కృష్ణ, మంగళగిరి ఏడీఈ జి సురేష్ బాబు, మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు మండలాల్లో ఉన్న ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బిపిఎస్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ పరిధిలోని అంగలకుదురు, సంగం జాగర్లమూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ పై శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏపీ సి ఆర్ డి ఏ జాయింట్ డైరెక్టర్ సిహెచ్ మధుసూదన్ రావు నేత అత్వంలో జరిగిన సదస్సులలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం వివరాలను డిపిఓ ఎల్ సుబ్బారావు వివరించారు. పట్టణానికి సమీపంలో ఉన్న గ్రామాలు కావడంతో లేఔట్లు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో సి ఆర్ డి ఏ నబంధనలు అమలు కావాలని, కొనుగోలుదారులు కూడా వాటిని దృష్టిలో ఉంచుకొని నిబంధనలకు అనుగుణంగా ఉన్న లేఔట్ లోనే కొనుగోలు చేయాలని చెప్పారు. సదస్సులో పంచాయతీ కార్యదర్శి బి అనిల్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మురికి కూపం.. పట్టించుకునే వారేరీ?

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అసలే చలికాలం, సీజనల్ వ్యాధులు జ్వరం, జలుబు లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ తరుణంలో ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు ఏకంగా నెలల తరబడి మురుగు నీరు నిలువ ఉండి, పారుదల లేక దోమలు ప్రబలుతున్నాయి. పక్కనే చిట్టి పొట్టి చిన్నారులు విద్యాబుద్ధులు నేర్చుకునే పాఠశాల. పాఠశాల గేటుకు పది అడుగుల దూరంలోనే మురికి గుంత. ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలోని కూరపాటి స్కూల్ వద్ద నిత్యం దోమలతో, దుర్గంధం వెదజల్లుతూ, జడ్పీ రోడ్డు పక్కనే ఉన్న ఈ మురికి కూపంలోనుండి రోడ్డుపైకి నిత్య మురుగు పారాల్సిందే. ఈ ప్రాంతంలో మురుగు నిల్వ ఉండకుండా, గ్రామ సచివాలయ అధికారులు గాని, మున్సిపల్ అధికారులు గాని చర్యలు చేపట్టడం లేదు. కనీసం బ్లీచింగ్ కూడా అధికారులు చల్లించడం లేదు.

కూరపాటి స్కూల్ పక్కన ఉన్న మురికి గుంత

ఇదే పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగితే విద్యార్థినీ, విద్యార్థులకు , స్థానిక గ్రామ ప్రజలకు దోమలు కుట్టి, అంటు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. తక్షణమే సంబంధిత అధికారులు మురుగు నివారణ చర్యలు చేపడితే చిన్నారులు, స్థానికులు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని స్థానిక గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

మాట్లాడుతున్న సిబ్బంది

పిహెచ్‌సిని పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాలలో జరుగుతున్న కాన్పుల వివరాలు పరిశీలనకు వచ్చినట్లు అడిషనల్ కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కె వి యన్ ఎస్ అనిల్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించి డేటా సేకరించారు. కాన్పులు అనుకున్న స్థాయిలో జరుగుతున్నాయా లేదా పరిశీలించి కాన్పులు జరిగిన మహిళలకు జనని సురక్ష యోజన క్రింద గ్రామీణ ప్రాంతాలలో వెయ్యి రూపాయలు పట్టణ ప్రాంతాలలో 600 రూపాయలు సక్రమంగా అందిస్తున్నారా లేదా అందించకపోతే ఎందుకు అందించడం లేదు కారణాలు తెలుసుకొని సక్రమంగా అందేటట్లు చర్యలు చేపడతామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన గరపే తులకు ఎంతమందికి సకాలంలో వ్యాక్సిన్లు వేస్తున్నారు పుట్టిన పిల్లలకు వేస్తున్న వ్యాక్సిన్ల డేటా ల్యాబ్లో జరుపుతున్న పరీక్షలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా డిఎం అండ్ హెచ్ వో కు తెలియజేస్తామన్నారు. ఏదైనా అవకతవకలుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డు(అభ) ఎంత మందికి అందజేశారని వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సతీష్ కుమార్ స్థానిక వైద్యాధికారి సి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో పలు కీలక అభివ అద్ది కార్యక్రమాలకు శంకుస్థాపన శుక్రవారం జరిగింది. మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న రూ.37 లక్షల 70 వేల విలువైన అభివ అద్ది పనులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందరోగా చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ చంద్రబాబు రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటు ప్రశంసనీయమని అన్నారు. మార్కెట్ యార్డులో భవనాలు దెబ్బతినడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ప్రత్యేకంగా స్పందించి ఈ నిధులను మంజూరు చేయడం రైతు సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆ అభివ అద్ధి ప్రణాళికలో భాగంగా మార్కెట్ యార్డులో రూ.37.70 లక్షల విలువైన పనులు ప్రారంభించడం రైతులకు నేరుగా ఉపయోగకరమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పిఎసిఎస్ అధ్యక్షులు జి పిచ్చిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్య రావు, పాలకవర్గ సభ్యులు బైరబోయిన పద్మావతి, మేడిశెట్టి కిషోర్, ఎన్ విజయ కుమార్ రెడ్డి, వల్లభాపురం స్వర?కుమారి, ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ తస్లీమ్, నైనాల లావణ్య, జగ్గారపు నాగకుమారి, మన్యం మల్లేశ్వరి, నక్క రాజేశ్వరి, నల్గొండ, పరమేశ్వరరావు, బైరబోయిన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ధూళిపాళ్ల ముందస్తు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రధాన ముఖద్వారం వద్ద పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలను టిఎన్టియుసి, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. 58 కిలోల భారీ కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథులుగా టిడిపి పెదకాకాని మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ మోసిన్ హాజరై మాట్లాడారు. టిఎన్టియుసి, టిఎన్ఎస్ఎఫ్ సమన్వయకర్త డాక్టర్ మండూరు వెంకటరమణ, ప్రొఫెసర్ త్రిమూర్తులు మాట్లాడుతూ తండ్రి మరణంతో తన సివిల్స్ ప్రయత్నాన్ని విరమించి రాజకీయాల్లోకి అడుగుపెట్టారని, కొంత కాలంలోనే ప్రజల అభిమానం పొందారని చెప్పారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బత్తుల హేమంత్ కుమార్, వికాస సెక్రెటరీ జె శీను, రాధాకృష్ణ, యూనివర్సిటీ లైబ్రేరియన్ కోడెల వెంకట్రావు, టిఎన్టియుసి నాయకులు నూతకి వెంకటేశ్వర్లు, రాజేంద్ర, కనకరాజు, అధ్యాపకులు బాబు, బాలకృష్ణ, శాంసంగ్, ప్రవీణ్, డైలీ వేజ్ సంఘం అధ్యక్షులు ప్రభాకర్, సెక్రెటరీ నీలకంఠేశ్వరరావు, వారితో పాటు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్, మోహన్ సింహాద్రి, పూర్ణ, అనిల్, శిరీష్, దుర్గాప్రసాద్, కిరణ్, యూనివర్సిటీలోని విద్యార్థులు మరియు ఉద్యోగస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి పూర్వవిద్యార్థి విరాళం

ప్రజాశక్తి - పెదనందిపాడు

పి.ఏ.యస్ కళాశాల పూర్వ విద్యార్థి, చిలకలూరిపేట కు చెందిన యమ్. బాలాజి యు.యస్.ఏ లోని టెక్సాస్ లో ఎల్లీయస్స్,హెచ్.సీ.ఎమ్ కంపెనీలో సీనియర్ ప్రోడక్ట్ లీడ్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. శుక్రవారం వారు 25 సంవత్సరాల తరువాత తాను చదువుకున్న, పి.ఎ.ఎస్ కళాశాలను సందర్శించి, తాను చదువుకున్న క్లాసు రూమ్స్, ల్యాబ్ అధ్యాపకులును, ఆఫీస్ స్టాఫ్ ను కలసి కళాశాలతో తనకు వున్న జ్ఞాపకాలు,వారితో పంచుకున్నారు. పి.ఈ.డి సొసైటీ పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ తన అమెరికా పర్యటన లో కళాశాల పూర్వ విద్యార్థులతో సమావేశమై తమ జన్మ భూమికి, చదువుకున్న కళాశాలకు సహాయ, సహకారాలు అందించాలి అని సూచించినారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు, పాల్గొన్నారు.

దాత బాలాజీను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

తహశీల్దార్‌కు అర్జీ ఇస్తున్న వీఆర్ఏలు

సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏల అర్జీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల పరిధిలో పనిచేస్తున్న వీఆర్ఏలు శుక్రవారం స్థానిక తహశీల్దార్ ఐసునీత అర్జీని ఇచ్చారు. అర్జీలో తమ సమస్యలను తెలిపారు. వీఆర్ఏలకు తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని నామినీలకు వీఆర్ఏలుగా నియమించాలని అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈనెల 16వ తేదీన మంగళగిరిలోని సిసిఎల్ రాష్ట్ర కార్యాలయం వద్ద 13 జిల్లాలకు చెందిన 20వేల మంది ధర్నా చేపట్టనున్నట్లు అర్జీలో పేర్కొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.దేవసహాయం, డి.మోహన్‌రావు, కె.నరసింహారావు, జి.దేవదానం, టి.శివయ్య, ఎం.శైలజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామాజిక బాధ్యత అభినందనీయం

ప్రజాశక్తి - తాడికొండ

విద్యార్థి దశలో సమాజం పట్ల అవగాహన కలిగి సామాజిక బాధ్యతను నిర్వర్తించడం ప్రశంసనీయమని చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు అన్నారు. చలపతి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం టెక్నో కాట్స్ అసోసియేషన్ విద్యార్థులు చలికాలం ద అష్ట్యా అనాథలు, వ అద్దలకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.250 మంది అభాగ్యులను గుర్తించి వారికి దుప్పట్లు, రగ్గులు భోజనం అందజేశారు. చదువుతో పాటు సామాజిక బాధ్యత గుర్తెరిగి ప్రతి ఏడాది సమాజ సేవ చేయటం అభినందనీయమని అయన అన్నారు.

ట్రాఫిక్ విధుల్లో ఎన్‌సిసి క్యాడెట్లు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులతో పాటు ఎన్సిసి విద్యార్థులు భాగస్వాములయ్యారు. ఇటీవల ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ట్రాఫిక్ నియంత్రణలో సిబ్బంది కొరత ప్రస్తావనకు రావడంతో ఎన్‌సిసి విద్యార్థులను ఎందుకు ఉపయోగించకూడదని సబ్‌కలెక్టర్ సంజనా సింహ ప్రశ్నించారు. దానిని దృష్టిలో ఉంచుకొని ట్రీ టౌన్ సిఐ ఎస్ సాంబశివరావు నేత అత్వంలో శుక్రవారం స్థానిక చెంచుపేట ప్రాంతంలో చేపట్టిన వాహనాల తనిఖీలో వివిధ పాఠశాలలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులను పోలీసులు భాగస్వాములను చేశారు. ఎన్‌సిసి విద్యార్థులు మాట్లాడుతూ పోలీసులకు సహకరించేందుకు సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ విధులలో పాల్గొంటారని, ట్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదకరంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ఎస్ ప్రకాశ రావు, కరిముల్లా, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

నంబూరులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య సేవా కమిటీ, బేతనియ ప్రార్థనా మందిరం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు కొళ్లి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి వైద్యం అందరి ద్రాక్ష లాగా ఉన్న తరుణంలో గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ఇక్కడికి వచ్చి గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు వైద్యం చేయటం హర్షనియమన్నారు. రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.

విజ్ఞాన్, ఇప్పైటీ డయాగ్నస్టిక్స్ మధ్య ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, గుంటూరులోని ఇప్పైటీ డయాగ్నస్టిక్స్ రీసెర్చ్ సెంటర్‌ల మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. శుక్రవారం వీసీ నాగభూషణ్, ఇప్పైటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి కొగంటి, సీఈవో- సీఎస్‌వో డాక్టర్ సందీప్‌కుమార్ నాదెండ్ల హాజరై అవగాహన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్, ప్రెసిషన్ మెడిసిన్, ఆధునిక జీవసాంకేతిక రంగాలలో శాస్త్రీయ, సాంకేతిక సహకారాన్ని పెంపొందించేందుకు ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు కలిసి నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్, డ్రగ్ ఇంటరాక్షన్‌ల విశ్లేషణ, మాలిక్యులర్ రీసెర్చ్, లో-కాస్ట్ పీసీఆర్ టెక్నాలజీ అభివృద్ధి, సెప్సిస్ ట్రాన్స్ క్రిప్టోమిక్స్, బయోఇన్ఫర్మాటిక్ అనాలిటిక్స్ వంటి ఆధునిక పరిశోధన రంగాలు, తదితర అంశాలలో కలిసి పనిచేయనున్నామని వెల్లడించారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్‌చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సల్ హెల్త్ కవరేజీ డే పై న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

డి.ఎమ్.హెచ్.ఓ వారి సమన్వయముతో గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డి.ఎమ్.హెచ్.ఓ ఆఫీసులో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ప్యానెల్ అడ్వకేట్ కట్ట కాళిదాసు మాట్లాడారు. ప్రయివేట్ హాస్పిటల్స్ లో కాకుండా ప్రభుత్వ హాస్పిటల్స్ లో వసతులు, సదుపాయాలు మరియు వైద్యం కూడా ఉచితంగా అందుతుందని వైద్య ఖర్చులను తగ్గించుకోవడం, ప్రభుత్వం నుండి వైద్యం , ఆహార పోషణ అందుకునే విధానాల గురించి వివరించారు. బాధితులకి స్థిర నివాసం కొరకు అర్హులైన వారిని గ్రామ మరియు వార్డ్ సచివాలయాలలో దరఖాస్తు ఎలా పెట్టుకోవాలో వివరంగా వివరించారు. ప్రతి పౌరుని ఆరోగ్యానికి సంబంధించి ఆరోగ్య పరిరక్షణ కొరకు నాణ్యమైన తక్కువ ఖర్చుతో ఎలా కాపాడుకోవచ్చో తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్స్ డిపార్ట్మెంట్ నుండి శ్రీవాణి, డి.ఎన్.ఎమ్ నుండి డాక్టరు అనూహ్య, డి.ఎమ్.హెచ్.ఓ నుండి కే.విజయలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్స్, ప్రజలు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన విద్యార్థికి సర్టిఫికెట్ అందచేస్తున్న ప్రిన్సిపాల్

కిట్స్‌లో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ విభాగం, రెయిన్‌బో బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 80 మంది కిట్స్ విద్యార్థులు రక్తదానం చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రాణాలను కాపాడేశక్తి ఉన్న రక్తాన్ని అవసరం అయిన వారికి ఇవ్వటానికి యువత ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు అన్నారు. కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేయటం వల్ల ఆపదలో ఉన్న ఎందరో ఆపన్నులకు ప్రాణదానం చేసిన వారు అవుతారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ఏవిధమైన అనర్థాలు ఉండవని, ప్రతి విద్యార్థి రక్తదానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.చంద్రారెడ్డి, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెనాలిలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

ప్రజాశక్తి తెనాలి

స్థానిక బోస్ రోడ్డు వీనస్ టాకీస్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ శుక్రవారం ప్రారంభమైంది. ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వినియోగదారులకు క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా సరికొత్త షాపింగ్ అనుభూతిని పంచుతుందన్నారు. సంస్థ చైర్మన్ పొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 37వ శాఖను తెనాలిలో ప్రారంభించామని, ఈ ప్రాంత ప్రజల అభిరుచులకు అనుగుణంగా చీరలు, పట్టు వెరైటీలు, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఎత్నిక్ వేర్, ఇండో-వెస్ట్రన్ కేటగిరీలు కనువిందు చేయనున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో పండుగ వేళలో షాపు అందుబాటులోకి రావడం ఈ ప్రాంత వాసుల అదృష్టంగా చెప్పారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ రాజ మౌళి, టిడిపి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ పసుపులేటి త్రిమూర్తి, హోల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు, ఆర్ఎస్ బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు, పలువురు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనలో నటి మీనాక్షి చౌదరి ఎమ్మెల్సీ ఆలపాటి తదితరులు

రేపు రేట్ పేయర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తున్న నారాయణరెడ్డి, లక్ష్మణరెడ్డి తదితరులు

ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈనెల 14న స్థానిక తాలూకాలోని పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం రామన్నపేటలోని జన చైతన్య వేదిక హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ నగర అభివృద్ధిని కాంక్షించే ప్రజలు హాజరై తగు సూచనలు, సలహాలు అందించాలన్నారు. నగర అభివృద్ధికి 20 పౌర సంస్థలను భాగస్వామ్యులను చేసి కృషి చేస్తామని చెప్పారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ 1955 లో గుంటూరు ప్రధమ లోక్‌సభ సభ్యులు ఎస్.వి. ఎల్. నరసింహం ఏర్పాటు చేసిన ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ గత 7 దశాబ్దాలుగా త్రాగునీటి, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అవిరళ కృషి చేస్తుందన్నారు. నగర అభివృద్ధిలో పౌర సంస్థల భాగస్వామ్యాన్ని గుర్తించిన రేట్ పేయర్స్ అసోసియేషన్ గుంటూరు నగరంలోని పలు పౌర సంస్థల ప్రతినిధులను ఆహ్వానించి నగర అభివృద్ధిపై సదస్సును నిర్వహించ తలపెట్టడం అభినందనీయమన్నారు. సమావేశంలో నేస్తం సహవ్యవస్థాపకులు టి.ధనుంజయరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు కనపర్తి రాఘవరావు, వి.సదాశివరావు, రామాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లిట్టర్ పిక్కర్ మెషిన్ పనితీరు పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

మెషిన్ పనితీరు పరిశీలిస్తున్న నగర కమిషనర్

జిఎంసి పరిధిలోని పెద్ద రోడ్లు, డివైడర్లు, ఫుట్‌పాత్‌లను ట్రక్ మౌంటెడ్ లిట్టర్ పిక్కర్ మెషిన్ వేగంగా శుభ్రం చేస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం అమరావతి రోడ్డులోని మధురానగర్ ప్రాంతంలో లిట్టర్ పికర్ మెషిన్ పనితీరును జిఎంసి ఎస్ఈ సుందర్రామిరెడ్డితో కలిసి కమిషనర్ నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ట్రక్ మౌంటెడ్ లిట్టర్ పికర్ మెషిన్ ద్వారా పెద్ద రోడ్లు, డివైడర్లు, ఫుట్‌పాత్‌లలో పడివున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, ఆకులు, చిన్నచెత్తను 10 మీటర్ల పొడవైన హోస్‌తో శక్తివంతమైన సక్షన్ ద్వారా ఒకేసారి 3000 లీటర్ల (3 టన్నుల) హాపర్‌లో సేకరిస్తుందన్నారు. మాన్యువల్ స్వీపర్ల బదులు కేవలం డ్రైవర్, ఆపరేటర్ ఇద్దరితోనే పని పూర్తవడం వల్ల కార్మికుల శ్రమ బాగా తగ్గుతుందన్నారు. ముఖ్యంగా ఉదయం ట్రాఫిక్ రద్దీ సమయాల్లో వేగంగా శుభ్రం చేయడానికి దోహదపడుతుందన్నారు. ప్రధానంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలు, పార్కులు, డ్రైన్ల పక్కన పడిన చెత్త, వర్షాల అనంతరం రోడ్లపై పేరుకుపోయిన ఆకులు, మట్టిని సులువుగా తొలగించవచ్చన్నారు. ఒక ట్రిప్‌లోనే 4-5 సాధారణ ట్రక్‌ల పని చేస్తుందన్నారు. మరోసారి మెషిన్ పనితీరుని పరిశీలించి, కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి వాటిని నగరంలో వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

టిజెపిఎస్ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్ కెఎల్‌పి

ప్రజాశక్తి-గుంటూరు

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందుకుంటున్న కెఎల్‌పి విద్యార్థులు

స్థానిక టిజెపిఎస్ కళాశాలలో రెండ్రోజులపాటు నిర్వహిస్తున్న మెగా స్పోర్ట్స్‌మీట్ 2025 శుక్రవారం ముగిసింది. ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కెఎల్‌పి స్కూల్, రన్నరప్ టిజెపిఎస్ కాలేజి కైవసం చేసుకున్నాయి. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త పి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు క్రీడల్లో రాణించి, దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ గొప్ప లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని జీవితాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండంట్ కెవి. బ్రాహ్మం, ట్రెజరర్ వి.కృష్ణానంద్, ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్. కామేశ్వర శాస్త్రి, ఎన్ చక్రనాగ్, వ్యాయామ అధ్యాపకులు టి.వాసుదేవరరావు, కోచ్ ఆర్.శివాజీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో మెరుగ్గా చికిత్సలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ తెలిపారు. శుక్రవారం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడారు. ఎస్ఆర్ఐ డాక్టర్ పొదిలి ప్రసాద్ హాజరు అయ్యారు. డాక్టర్ పొదిలి ప్రసాద్ గారు సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణానికి సంబంధించిన నేపథ్యాన్ని ప్రజలతో పంచుకున్నారు. అదేవిధంగా, డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ తక్కువ కాలంలోనే ఆసుపత్రిని అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు తీసుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బొంగరాల వీడు ప్రాంగణంలో కూడా భవన సదుపాయాలు ఏర్పడేందుకు అందరం కలిసిక షి చేస్తున్నామని,ఆసుపత్రి ప్రాంగణాన్ని ప్రజలందరూ శుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. జాగృతి చారిటబుల్ ట్రస్ట్ నుండి నాగరాజు కుమారి ప్రజలకు మల్టీవిటమిన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు.వివిధ విభాగాల వైద్యులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

ఉద్యోగి కుటుంబానికి ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ ఎమ్‌డి సాయం

ప్రజాశక్తి-గుంటూరు

ఆదిత్య మెడికవర్ హాస్పిటల్‌లో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన రాధారపు నరేంద్రబాబుకు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ పాకనాటి కృష్ణశ్రవంత్ ఆర్థిక సాయం అందించారు. గత రెండేళ్లుగా అదే ఆసుపత్రిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా నిబద్ధతతో పనిచేసిన రాధారపు నరేంద్రబాబు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవ్వడంతో విషయం తెలుసుకున్న డాక్టర్ కృష్ణశ్రవంత్ శుక్రవారం నరేంద్రబాబు కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.2.5 లక్షల చెక్కును అందించారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. నరేంద్ర భార్య అర్హతలకు అనుగుణంగా హాస్పిటల్‌లో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మెడికవర్ హాస్పిటల్స్ ఎండి ప్రముఖ న్యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ అమూల్య ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

నరేంద్రబాబు కుటుంబ సభ్యులకు చెక్కును అందచేస్తున్న డాక్టర్ కృష్ణశ్రవంత్